క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజంపేట రూరల్ : డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్న కారణంగా విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ డీఈఈ ఎం సురేంద్రనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజంపేట, పుల్లంపేట మండలాలలోని 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్‌లకు సమీపంలో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమం శనివారం చేపట్టామన్నారు. పట్టణంలోని పాత బస్టాండు, ఆర్‌ఎస్ రోడ్, అహ్మద్ నగర్, మండలంలోని బ్రాహ్మణపల్లి, పుల్లంపేట మండలంలోని ఎస్‌ఆర్ పాళెం, రెడ్డిపల్లి సబ్‌స్టేషన్ల పరిధి, పరిసర గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలియజేశారు. డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరూ సహకరించవలసిందిగా కోరారు.

నందలూరులో..

నందలూరు (రాజంపేట) : 33 కేవీ మంటపంపల్లి ఫీడర్ మరమ్మతు పనులు వలన శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఒంటిమిట్ట డీఈఈ బి.మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరమ్మతులు వల్ల నందలూరు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీనికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

డ్యామ్ పనుల పరిశీలన



డ్యామ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

సుండుపల్లి (రాజంపేట) : సుండుపల్లి మండలంలోని పింఛా డ్యామ్ నిర్మాణ పనులను రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పరిశీలించారు. నిర్మాణ పనుల వద్దకు ఎమ్మెల్యే వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన డ్యామ్ అధికారులు, కాంట్రాక్టర్లతో నిర్మాణ పనులు తీరుతెన్నులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ డ్యామ్ ఓనర్ నిర్మాణ పనులు నాణ్యతతో పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పింఛా డ్యామ్ పునరుద్ధరణ జరుగుతున్నాయన్నారు.

నేడు రథయాత్ర

రామాపురం : నేడు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టే రథయాత్ర మండలంలో కొనసాగుతుందని విశ్వహిందూ పరిషత్ అన్నమయ్య జిల్లా కన్వీనర్ వీరారెడ్డి, వెంకటకృష్ణారెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వహిందూ పరిషత్ బజరంగ దళ్ శౌర్య జాగరణ రథయాత్ర గత నెల 30వ తేదీ నుంచి ప్రారంభమైందని, ఈ యాత్ర శనివారం మండలంలోని కొవ్వూరువాండ్లపల్లె అభయహస్త ఆంజనేయ స్వామి ఆలయం వరకు జరుగుతుందన్నారు. ఈ యాత్రలో విరిజానంద స్వాములు ప్రసంగించి అనంతరం తీర్థప్రసాదాలు అందిస్తారన్నారు. ప్రజలు విరిగా పాల్గొని స్వామి ఆశీర్వాదాన్ని పొందాలని కోరారు.

రైల్వే సమస్యలు పరిష్కరించండి

ఓబులవారిపల్లె : రాజంపేట పార్లమెంటు నియోజకవర్గంలోని రైల్వే సమస్యలు పరిష్కరించాలని డీఆర్‌సీసీయూ మెంబర్ తల్లెం భరత్‌కుమార్ రెడ్డి శుక్రవారం గుంతకల్‌లో రైల్వే డీఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి అండర్ బ్రిడ్జీల సమస్యలు పరిష్కరించాలని, అనేక సంవత్సరాలుగా అండర్ బ్రిడ్జీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదే విధంగా రాజంపేట, నందలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లి రైల్వే స్టేషన్లలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపింగ్ కల్పించాలని కోరారు. అనంతరం ఇదే విషయమై సీనియర్ డీసీఎం మనోజ్ కుమార్‌ను కలిసి మాట్లాడారు.

ఉపాధ్యాయులకు సత్కారం

నందలూరు (రాజంపేట) : మండలంలోని నాగిరెడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తూ జోనల్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన గంగనపల్లి వెంకటరమణ, బి.రవిశంకర్ రెడ్డిలను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఖాదర్ బాషా, డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, శిల్పి ఆనందాచారి, బోగా వెంకటసుబ్బయ్య, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, విజయకుమారి, మస్తాన్, జీవి ప్రసాదరావు, స్వర్ణలత, గౌరీ, సుబ్బరాయుడు, గీతా, రమణమ్మ, జ్యోతిప్రియ, ఆర్‌వి రమణ, జీవి రమణ, ప్రమీల, షాకీర్ హుస్సేన్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో విజయం వైఎస్సార్‌సీపీదే

రామాపురం : 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175కు 175 స్థానాల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వస్తుందని జిల్లా ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం గువ్వలచెరువులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలుపరిచి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలుపరిచి నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు నగదును జమ చేసి చరిత్రను సృష్టించారని కొనియాడారు.

వైద్యావసరాలను గుర్తించిన అందరి ప్రభుత్వం

- జాతరలను తలపిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు
- ప్రతి ఒక్కరికి చికిత్స, మందుల పంపిణీ
- వ్యాధి తీవ్రతను బట్టి ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్న వైద్యులు



రాయచోటి టౌన్: వైద్య పరీక్షల అనంతరం రోగులకు మందులు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రైల్వేకోడూరు: మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు



రాజంపేట: వైద్యం చేయించుకుంటున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాయచోటి టౌన్ : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి రూరల్ పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ రాయవరం మమత ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గడప వద్దకే ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణులు, బాలింతలు, నవజాతి శిశువులు, పిల్లలు, యువత ఇలా ప్రతి వారి వైద్య అవసరాలను గుర్తించి వారి వ్యాధులకు పరిష్కారం గుర్తించే విధంగా ఈ శిబిరాలు పని చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు రెడ్డి, ఆర్.శ్రీనివాసుల రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ మల్‌రెడ్డి, ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రా రెడ్డి, నాయకులు హరినాధరెడ్డి, సురేష్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ మహేశ్వర రాజు, డాక్టర్ శారద, డాక్టర్ జి. దివ్యవాణి, డాక్టర్ హసన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె : పేదల చెంతకు మెరుగైన వైద్య సేవలు అందజేయడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని లక్కిరెడ్డిపల్లె జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ దస్తగిరి, ఉప సర్పంచ్ రాజారెడ్డిల అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వారు హాజరయ్యారు. అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు అన్ని విధాలా అండగా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ టీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బొమ్మవరం సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోనే వైద్య సేవలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. అనంతరం ఐసీడీఎస్ వారు ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ–1 జి.గౌరీశంకర్ రాజు, సర్పంచ్ ఎల్.గంగురాజు, ఎంపీటీసీలు శ్రీనివాసరాజు, జి.దుర్గాప్రసాద్, ఎంపీడీఓ విజయారావు, తహసీల్దార్ పుల్లారెడ్డి, వైద్యాధికారులు గురు మహేష్, రాజశేఖర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాలివీడు : రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శమని ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపీపీలు మిట్టపల్లె యదుభూషన్‌రెడ్డి, గాలి శ్రీనివాసులు పేర్కొన్నారు. గరుగుపల్లె సచివాలయం వద్ద శుక్రవారం సర్పంచ్ జానకమ్మ, రామాంజులురెడ్డిల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల వైద్యులు నిర్వహించారు. మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి రోగికి కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. మాజీ ఎంపీపీ బండి చిన్నరెడ్డి, సర్పంచ్ ఉమాప్రభాకర్, సచివాలయం కన్వీనర్ శివగంగాధర్, ఎంపీడీఓ శేఖర్‌నాయక్, బీసీ నాయకులు నాగశేఖర్‌నాయుడు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే సీఎం జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంబేపల్లె మండలం శెట్టిపల్లిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. శిబిరంలో ఓపీ నమోదు కేంద్రం, రోగులను వైద్యులు పరీక్షించు కేంద్రాలు, రక్త పరీక్షలు నిర్వహించు కేంద్రం, మందులు పంపిణీ కేంద్రాలను, 104 సేవలను శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ గౌర్ల కవిత, మాజీ జడ్పీటీసీ గౌర్ల ఉపేంద్రా రెడ్డి, రమేష్ రెడ్డి, వడ్డి వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఆనంద్ రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కిషోర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, ఎంపీడీఓ నరసింహులు, వైద్యాధికారులు ముస్తాక్ అహ్మద్, మధుసూదన్ రెడ్డి, రాధ, డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందలూరు (రాజంపేట): ప్రజా ఆరోగ్యానికి భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆడపూరు గ్రామంలో సర్పంచ్ నందలూరు చైతన్య భారతి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్న ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అక్కడ ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని, అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార శిబిరాన్ని, వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన మందుల స్టాల్‌ను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సౌభాగ్యమ్మ, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు నందలూరు భాస్కర్ రెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతులే నిజమైన సంపన్నులు

రైల్వేకోడూరు : ఆరోగ్యవంతులైనా ప్రజలే నిజమైన సంపన్నులని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సచివాలయం–1 పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ కొరముట్ల మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఇంటింటి సర్వే ద్వారా అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి, వైద్య శిబిరాలను నిర్వహించి చికిత్స అందించాలనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని పేర్కొన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైద్య, విద్యారంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, జెట్పీటీసీ రత్నమ్మ, సర్పంచ్ శివయ్య, ఉప సర్పంచ్ శివసాయి, వైస్ ఎంపీపీ–2 మంజుల, డైరెక్టర్‌లు గునిశెట్టి ప్రశాంతి, ముజీబ్, ఎంపీడీఓ జాషువా, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కార్పొరేట్ వైద్యం

సుండుపల్లి (రాజంపేట): ప్రతి గడపకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం విజయవంతంగా ముందుకు సాగుతోందని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం సుండుపల్లి మండలంలోని పెద్దినేని కాలువ గ్రామంలో జగనన్న సురక్ష వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతి నిరుపేదకు వైద్యం అందించేందుకు కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. ప్రజా ఆరోగ్యానికి భద్రత కల్పిస్తూ వేలాది మంది నిరుపేదలకు వైద్యం అందిస్తున్నారన్నారు. కార్యక్రమాన్ని ప్రతి నిరుపేద సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సుండుపల్లి మండలాధ్యక్షులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు పెద్దినేని కాలువ ఉపసర్పంచ్, వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైద్యాధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

నందలూరు (రాజంపేట) : నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో కొలువైన వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 15వ తేదీ నుంచి జరగనున్న దసరా ఉత్సవాలకు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డిని ఆర్యవైశ్య సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, ఆలయ ఉపాధ్యక్షులు మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శెట్టి, గెలివి మల్లికార్జున శెట్టి, వల్లకొండు చంద్ర పాల్గొన్నారు.

ముందస్తు దసరా వేడుక



బొమ్మల కొలువు ఏర్పాటు చేసిన దృశ్యం

చిట్వేలి : స్థానిక శ్రీసాయి వికాస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు దసరా ఉత్సవాలను నిర్వహించారు. దసరా అంటేనే ముచ్చటైన బొమ్మల కొలువు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కొండపల్లి బొమ్మలు, దేవతామూర్తుల బొమ్మలు, మన సాంప్రదాయాన్ని తెలియజేసే బొమ్మలు ఆకర్షించాయి. ప్రతి ఒక విద్యార్థికి ఆరోగ్యం, ఆయుస్సు, విజయం దక్కాలని కరస్పాండెంట్ రెడ్డయ్య ఆకాంక్షించారు. అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారికి పూజలు

సిద్దవటం : మండలంలోని మాధవరం–1 గ్రామ పంచాయతీ పరిధిలోని బంగారుపేట గ్రామ శివారులో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారికి శుక్రవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అలంకరణ, సహస్రనామార్చన, కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి కాయాకర్పూలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

హెల్మెట్ ధరించి వాహనాలు నడపండి



చిన్నమండెం : హెల్మెట్ ఉపయోగాలను వివరిస్తున్న రాయచోటి రూరల్ సీఐ తులసీరామ్

రాయచోటి టౌన్ : విధిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్ రఫీ వాహనదారులకు సూచించారు. రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషా, అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు రాయచోటి పట్టణంలో పలు ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన వాహనదారులకు హెల్మెట్ ఉపయోగాలు వివరించారు. హెల్మెట్ ధరించకుండా వాహనలు నడిపితే అలాంటి జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వీరబల్లె (రాయచోటి టౌన్) : ద్విచక్రవానదారులు తప్పసరిగా వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వీరబల్లె ఎస్ఐ చంద్రమోహన్ వాహనదారులకు సూచించారు. శుక్రవారం వాహనాల తనిఖీలలో భాగంగా వీరబల్లె మండల కేంద్రంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారుల దగ్గర రికార్డులను పరిశీలించారు. వాహనం నడిపేటప్పుడు పాటించవలసిన జాగ్రత్తలను తెలియజేశారు.

చిన్నమండెం : ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించడం ఎంతో రక్షణగా ఉంటుందని రాయచోటి రూరల్ సీఐ తులసీరామ్ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందికి హెల్మెట్ వలన కలిగే ఉపయోగాలను శుక్రవారం వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ సీఐ మాట్లాడుతూ కుటుంబాల పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను వాడాలన్నారు. చిన్నపాటి ప్రమాదాలు జరిగినా హెల్మెట్ వలన ప్రాణాపాయం నుండి బయటపడవచ్చన్నారు. మండల ప్రజలు విధిగా హెల్మెట్ వాడేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్‌బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యం



విద్యార్థులకు పోలీసుల విధి విధానాలను వివరిస్తున్న ఎస్ఐ వెంకట శివకుమార్

గాలివీడు : ప్రజల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని మండల ఎస్ఐ వెంకటశివకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో రవిచంద్ర పాఠశాల విద్యార్థులకు ఆయుధాలపై ఓపెన్ హౌస్ నిర్వహించారు. మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలు, స్టేషన్ అధికారి, రైటర్, వైర్‌లెస్, కేసుల నమోదు, ట్రాఫిక్ నియంత్రణ, షీ టీం బృందాల సేవలను వివరించారు. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు, కమ్యూనికేషన్ వ్యవస్థ, లాకప్ గదులు, సీసీ కెమెరాలు, ఆయుధాల నిర్వహణ, సైబర్ క్రైం, డయల్ 100 పనితీరు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు పోలీసుల ఆయుధాలను చేతబట్టి ఉత్తేజ పడ్డారు. అనంతరం విధి నిర్వహణలో ఎందరో పోలీసులు అమరులయ్యారని, వారి త్యాగాలు మరువలేనివని వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

15 నుంచి నల్లగంగమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు



దర్శనమిస్తున్న నల్లగంగమ్మ

సంబేపల్లె : ఈనెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు సంబేపల్లిలోని శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణకర్త మునగా మురళీస్వామి, ఈఓ కొండారెడ్డిలు తెలిపారు. తొమ్మిదిరోజులపాటు జరుగనున్న ఈ ఉత్సవాలలో అమ్మవారు రోజుకొక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. 15న నల్లగంగమ్మతల్లి అలంకారం, 16న శ్రీ గాయత్రీ దేవి, 17న శ్రీ అన్నపూర్ణదేవి, 18న శ్రీమహాలక్ష్మీ దేవి, 19న శ్రీ మహాచండీ దేవి, 20న శ్రీ సరస్వతీ దేవి, 21న శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి, 22న దుర్గాదేవి, 23న రాజరాజేశ్వరీ దేవి అలంకరణలలో అమ్మవారు దర్శనమిస్తారన్నారు. ఉత్సవాలలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మానసిక రుగ్మతలను అధిగమించాలి



కోర్టు ఆవరణలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జీ కె లత

నందలూరు (రాజంపేట) : మానసిక రుగ్మతలను అధికమించాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.లత సూచించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోర్టులో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జడ్జి మాట్లాడుతూ మానసికంగా బాధపడటం కూడా ఒక జబ్బు లాంటిదే అన్నారు. కౌన్సెలింగ్, మెడిసెన్ ద్వారా లైఫ్ స్టైల్ లో మార్పులు వలన ఈ మానసిక రుగ్మతలను పోగొట్టుకోవచ్చని తెలిపారు. ఇటువంటి వారిని చులకనగా చూడడం మహాపాపం అన్నారు. మానసిక బాధితులను గొలుసులతో నిర్బంధించడం, కొట్టడం, మాటలతో దూషించడం తీవ్ర నేరంగా పరిగణిస్తామన్నారు. మతిస్థిమితం కోల్పోయిన బాధితులకు 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ ప్రకారం ప్రత్యేక వైద్య సౌకర్యాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు నరసింహులు, అనుదీప్, జైహింహ, ఆనంద్ కుమార్, సెమీఉల్లాఖాన్, సుబ్బరామయ్య, రాబిన్ సన్, పోలీసులు, పీఎల్‌వీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

లక్కిరెడ్డిపల్లె : ఏపీ మోడల్ స్కూల్ సైన్స్ అండ్ సోషల్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మురళీ నాయక్, ఆసీఫా భానులు పదోన్నతిపై సంబేపల్లి, నంద్యాలకు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేసిన మురళీ నాయక్, ఆసిఫాభానులు ప్రమోషన్‌పై వెళ్తున్నారని, వారు ఎక్కడున్నా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజకుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఓబులవారిపల్లె : ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవ పోస్టర్లను శుక్రవారం మంగంపేట ఏపీ ఎండీసీ కార్యాలయ ప్రాంగణంలో కార్మిక సంఘల నాయకులు పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కోసం అక్టోబర్ 31 1920లో ఏఐటీయూసీ ఆవిర్భావం జరిగిందన్నారు. అప్పటి నుంచి కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనన్నట్టు పేర్కొన్నారు. ఈనెల 31న నిర్వహించే వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వడ్డెపల్లెకు దారి ఏర్పాటు

రామాపురం : మండంలోని హసనాపురం గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి వడ్డెపల్లెలో పర్యటించగా గ్రామస్తులు దారి సమస్యను ఆయన దృష్టికి తీసుకురావడం వెంటనే స్పందించి మండల నాయకులకు సమస్యను పరిష్కరించాలని సూచించారు. శుక్రవారం క్లాస్–1 కాంట్రాక్టర్ పప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, ఉప సర్పంచ్ నాగార్జున, పొట్టిరెడ్డి రమేష్‌రెడ్డిల సహకారంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న రాళ్లను యంత్రాల సహాయంతో తొలగించి రోడ్డును వెడల్పు చేశారు. దాదాపు కిలోమీటరు మేర రోడ్డును సులభతరం చేశారు. త్వరలోనే సిమెంటు రోడ్డును ఏర్పాటు చేస్తామని చెప్పడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలను తెలియజేశారు.

వైఎస్సార్ బీమా అందజేత

సంబేపల్లె : జగనన్న బీమా మృతుని కుటుంబానికి ఎంతో తోడ్పాటును అందిస్తుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం దేవపట్ల గ్రామం అసంజీవాండ్లపల్లె నాగూర్ అమీర్జాన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. దీంతో బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమాకు సంబంధించి రూ.10 వేల నగదును రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆయన అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోటీలకు విద్యార్థుల ఎంపిక

లక్కిరెడ్డిపల్లె : జిల్లా స్పోర్ట్స్ అకాడమీ స్టేడియంలో జరిగిన యోగా ఎంపికలో లక్కిరెడ్డిపల్లె విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తెలిపారు. అండర్–17కు జగదీశ్వర్ రాజు, వెంకటేష్, జశ్వంత్‌లు, అండర్–14కు అర్షద్ ఎంపికైనట్లు వారు తెలిపారు.

ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

లక్కిరెడ్డిపల్లె : ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని రాయచోటి ఎంఈఓ భాస్కర్ నాయక్, లక్కిరెడ్డిపల్లె ఎంఈఓ చక్రేనాయక్, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, వెంకటసుబ్బయ్యలు పేర్కొన్నారు. మండలంలోని ఉర్దూ పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు

రామాపురం : రైతు సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సూర్యనారాయణపురం రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, వ్యవసాయ పరికరాలు, ఇతరత్రా అన్ని గ్రామంలోనే అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కియోస్క్ ద్వారా రైతులకు కావాల్సిన మందులను ఆర్డర్ చేస్తే 48గంటల్లో సరఫరా చేస్తారన్నారు. భూసార పరీక్ష చేయించుకునే సౌకర్యం ఉంటుందన్నారు. రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గించి, సాగును లాభసాటిగా చేయడమే ఆర్బీకే ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, మార్కెట్ కమిటీ యార్డు చైర్మన్ విశ్వనాధరెడ్డి, వైస్ ఎంపీపీ రవిశంకర్‌రెడ్డి, సర్పంచ్ రఘురామయ్య, ఎంపీటీసీ నారాయణ, ఉప సర్పంచ్ శివ, సర్పంచ్‌లు సుబ్బయ్య, వెంకటసుబ్బారెడ్డి, శివయ్య, నాగభూషన్‌రెడ్డి, వెంకటరెడ్డి, రామాంజులు, అయూబ్, ఎంపీటీసీ మౌలా, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బయ్య, తిమ్మారెడ్డి, శంకర్‌నాయక్, జయానాయక్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే వైద్యం

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే వైద్యం అందుతోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని సూర్యనారాయణపురంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

సీబీఎస్‌ఈ విద్యా విధానం గొప్ప వరం

లక్కిరెడ్డిపల్లె : ప్రభుత్వ పాఠశాలలో సీబీఎస్‌ఈ విద్యా విధానం పేద విద్యార్థులకు గొప్ప వరమని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లిష్ స్పోకెన్ స్కిల్స్ పెంపొందించడానికి టోఫెల్ పరీక్షా విధానం ప్రవేశపెట్టామన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. 9వ తరగతి విద్యార్థులకు సీబీఎస్‌ఈ విద్యా విధానం ప్రవేశపెట్టారని, దీంతో విద్యార్థులు మంచి నైపుణ్యంతో కలిగి విద్యను నేర్చుకుంటున్నారని ఆయన అన్నారు. బడి నుంచి ఇంటికి వచ్చిన పిల్లలపై ప్రత్యేక దృష్టిపెట్టి తల్లిదండ్రులు చదివించాలన్నారు. దీంతో వారు ఉజ్వల భవిష్యత్తును అధిరోహిస్తారన్నారు. కార్యక్రమలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు నాగయ్య, నిత్యపూజయ్య, సుధాకర్, సుజాతమ్మ, శ్రీకళ, జమ్రుద్ బేగం, శ్రీనివాసులు, మురళీనాయక్, భారతి, పీడీ సోమశేఖర్ నాయక్, ప్రసాద్, రాజేశ్వరి, అరుణకుమారి, సుమియా, ఆసీఫా బాను, సుధీర్ కుమార్, రసూల్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోటీతత్వంతోనే విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు



విద్యార్థులకు మెమొంటోలు అందజేసిన దృశ్యం

సంబేపల్లె : విద్యార్థులు చిన్ననాటి నుంచి పోటీపడి చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని డాక్టర్ బయ్యారెడ్డి అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెరీర్ గైడెన్స్‌పై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారు చెప్పిన పాఠాలను శ్రద్ధగా చూసుకోవాలన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం పరీక్షల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు మెమెంటోలను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, సర్పంచ్ రామచంద్ర, నాయకులు ప్రతాప్ రెడ్డి, మార్ల ఓబులరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఇరువురి అరెస్ట్

రైల్వేకోడూరు అర్బన్ : ఈ నెల 11న రాజంపేట రహదారిలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద మహమ్మద్ షరీఫ్ అనే వ్యక్తి నుంచి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రూ.21 వేలు, ఒక సెల్‌ఫోన్ చోరీ చేసిన సంఘటనలో శుక్రవారం కోడూరు అరుంధతివాడకు నరసింహులు, రంగనాయకులపేటకు చెందిన చరణ్‌కుమార్‌లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్టు సీఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయనతోపాటు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆటో దొంగ అరెస్ట్

రైల్వేకోడూరు పట్టణంలో శుక్రవారం ఆటోను దొంగలించిన తిమ్మలూరి అనిల్‌కుమార్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద ఆటోను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచినట్టు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.